అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 03 మార్చి 2024 పేజీలు : 04

# పెనుకొండలో మార్చి 4న చంద్రబాబు సభ

- రా కదలి..రా పేరుతో నిర్వహించే ముగింపు సభ
- సభ విజయవంతానికి నేతల సన్నాహాలు



చంద్రబాబు బహిరంగ సభకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పెనుకొండ టిడిపి అభ్యర్థి సబిత, ఇతర నాయకులు

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుకొండ నియోజకవర్గంలో ఈ నెల 4వ తేదిన రాష్ట్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రా కదలిరా పేరుతో నిర్వహించే ముగింపు సభను నిర్వహిస్తున్నారు. పెనుకొండ సమీపంలోని జాతీయ రహదారి పక్కన కియా కార్ల పరిశ్రమ ఉంది. ఆ కార్ల పరిశ్రమకు సమీపంలో చంద్రబాబు పాల్గొనే బహిరంగ సభను నిర్వహించేందుకు టిడిపి శ్రేణులు సన్నద్ధం అవుతున్నాయి. రా కదలిరా పేరుతో తెలుగుదేశం పార్టీ నిర్వహించే బహిరంగ సభకు భారీఎత్తున నిర్వహించేందుకు పెనుకొండ టిడిపి అభ్యర్థి సబిత తదితర నాయకులు శనివారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. పార్టీ పరిశీలకులు రవీంద్ర తదితరులు కూడా హాజరయ్యారు. సత్యసాయి జిల్లాలోని ధర్మవరం, రాప్తాడు, హిందూపురం, మడకశిర, పెనుకొండ, పుట్టపర్తి, కదిరి శాసనసభ స్థానాల నుంచి టిడిపి, కార్యకర్తలను, అభిమానులను పెద్ద ఎత్తున సభకు సమీకరించాలని నేతలు భావిస్తున్నారు. చంద్రబాబు పాల్గొనే పెనుకొండ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తదితరులు వేరువేరుగా విలేకర్ల సమావేశం నిర్వహించి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పాల్గొనే పెనుకొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని

మిగతా 4లో...

# గుంతకల్లు టిడిపి అభ్యర్థిగా గుమ్మనూరు జయరామ్.?

- జయరాం అక్రమాలపై గతంలో టిడిపి నేతలు ఆలూరుకు కూడా విచారణకు వెళ్లారు - లోకేష్, చంద్రబాబుపై ఆరోపణలు సంధించారు
- కర్ణాటక కాంగ్రెస్ నేత ఒత్తిడితో జయరామ్‌కు టికెట్టు..? - స్థానిక అభ్యర్థులు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోని అధిష్టానం



మంత్రి గుమ్మనూరు జయరామ్, గుంతకల్లు టిడిపి నేతలు జితేంద్రగౌడ్, వెంకట శివుడు యాదవ్, జీవానందరెడ్డి

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా గుంతకల్లు టిడిపి రాజకీయం రాష్ట్రస్థాయిలోనే రసవత్తరంగా మారనుంది. గుంతకల్లు టిడిపి టికెట్ కోసం రెండు మూడేళ్లుగా మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకట శివుడు యాదవ్, నువ్వా నేనా అన్నరీతిలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. వారిద్దరికి తోడు హిమబిందు కూడా, పెరుమాళ్ల జీవానందరెడ్డి టిడిపి టికెట్ కోసం తీవ్రస్థాయిలో ప్రయత్నించారు. ఈ నలుగురు గుంతకల్లు తెలుగుదేశం పార్టీ టికెట్‌పై పోటీ చేసి తమ అదృష్ట్యాన్ని పరిక్షించుకోవాలని ఉన్నారు. జితేంద్ర గౌడ్, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉంటూ నియోజకవర్గంలో గట్టి పట్టు సంపాదించారు. ఈ నేపథ్యంలో టికెట్ తమకే వస్తుందని నేతలు ఎవరికి వారు గంపెడు ఆశలు పె ట్టుకుని ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా కర్నూలు జిల్లా ఆలూరు స్థానం నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న గుమ్మనూరు జయరామ్‌కు గుంతకల్లు టిడిపి టికెట్ ఇచ్చే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలతో గుంతకల్లు టిడిపి నాయకులు కంగు తింటున్నారు. గుమ్మనూరు జయరామ్‌కు టికెట్టు ఇస్తే తాము ససేమిరా గెలుపుకోసం ప్రయత్నించమని అంతర్గతంగా ఆక్రోశం వెల్లగక్కుతున్నారు. మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు వైసీపీ తరుపున కర్నూలు లోక్ సభ సీటును ఇచ్చేందుకు వైసీపీ గతంలో నిర్ణయించింది. అయితే గుమ్మనూరు జయరామ్ మాత్రం వైసీపీ తరుపున ఆలూరు వైసీపీ టికెట్ కావాలని వైసీపీ అధిష్టాన వర్గంపై ఒత్తిడి తెచ్చారు. సర్వేల్లో ఆలూరు స్థానంలో ఓడిపోతాడనడంతో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన విరుపాక్షిని ఆలూరు వైసీపీ సమన్వయ కర్తగా ఆ పార్టీ నిర్ణయించింది. విరుపాక్షివైపే వైసీపీ అధిష్టాన వర్గం మొగ్గుచూపుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి మళ్లీ అసెంబ్లీఓల అడుగు పెట్టాలన్న ఆలోచనతో తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు కొద్దిరోజులుగా సన్నాహాలు చేసి సఫలీకృతుడైనట్లు తెలుస్తో ంది. బళ్లారి జిల్లాకు చెందిన ఒక కాంగ్రెస్ పార్టీ మంత్రి ప్రత్యేకంగా కర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో ట్రబుల్ షూటర్‌గా పేరొందిన ఒక నాయకుని ద్వారా టిడిపి ముఖ్యులపై ఒత్తిడి తెచ్చి గుంతకల్లు టిడిపి టికెట్‌ను ఖరారు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. గుంతకల్లు లేదా ఆలూరు టిడిపి టికెట్‌ను గుమ్మనూరు జయరామ్‌కు ఇచ్చే అవకాశం స్పష్టంగా

మిగతా 2లో...

# ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని డ్రైవ్ పెట్టి పూర్తి చేస్తాం



**అనంతపురం కలెక్టరేట్, మార్చి 2 ప్రభాతవార్త**

విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం రెవెన్యూ రీసర్వే మూడవ దశ, ఇనామ్, అసైన్డ్ భూములు, హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్స్, పిఆర్‌డి, ఎన్‌ఆర్‌ఈజిఎ-కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, పరిశ్రమలశాఖ-ఎంఎస్‌ఎంఈ క్లస్టర్‌లకు భూ కేటాయింపు, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో, ఇమ్యునైజేషన్ కార ్యక్రమం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ రెండు రోజుల్లోగా డ్రైవ్ పెట్టి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాకు 5 లక్షల 11 వేల ఆరోగ్యశ్రీ కార్డులు రావాల్సి వుండగా, 1.90 లక్షల కార్డులు ఈ వారంలో జిల్లాకు రావడం జరిగిందన్నారు. జిల్లాకు వచ్చిన ఆరోగ్యశ్రీ కార్డులను ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. మిగిలిన లబ్ధిదారుల మొబైల్ ఫోన్లలో ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్‌ని డ్రైవ్ మోడ్‌లో చేపడతామన్నారు. జిల్లాలో 450 రైతు భరోసా కేంద్రాల్లో కమోడిటీ మానిటరింగ్ యాప్‌లో బయల మార్కెట్‌లో పంటల ధరలు ఏ విధంగా వున్నాయనే వివరాలు ప్రతిరోజు అప్‌లోడ్ చేయించడం జరుగుతుందన్నారు. జిల్లాలో హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్స్ ప్రక్రియను చేపడుతున్నామని, మ్యాపింగ్ చేపట్టగా వేగంగా డి మ్యాప్ ప్రక్రియను చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్కెటింగ్ ఎడి చౌదరి, డ్వామా పీడి వేణుగోపాల్‌రెడ్డి, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ నాగభూషణం, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, డిఐఒ యుగంధర్, ఎఫ్డిపి నోడల్ అధికారి డాక్టర్ సుజాత, మలేరియా అధికారి ఓబులు, డిపిఎంఒ డాక్టర్ రవిశంకర్, టిబి, లెప్రసి అధికారి అనుపమ జేమ్స్, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండలో జరిగే రా కదలిరా.. సభకు తరలి రండి

- ఈ సభ ద్వారా వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలి
- మాజీ మంత్రి పరిటాల సునీత



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో**

పెనుకొండ సమీపంలో ఈ నెల నాలుగవ తేది జరగనున్న రా కదలిరా సభకు టిడిపి కార్యకర్తలు భారీ స్థాయిలో తరలి రావాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురంలోని తన నివాసంలో నియోజకవర్గం తేదేపా నాయకులతో కలిసి ఆమె మాట్లాడారు. ఎన్నికల వేల టిడిపి అధినేత చంద్రబాబు విస్తృతంగా పర్యటిస్తున్నారని ఆయన పర్యటనలకు జనం భారీ స్థాయిలో తరలివస్తున్నారన్నారు. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించాలని అధిష్టానం నిర్ణయించిందని సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో రంగయ్య, కొండప్ప, సుధాకర్, నెట్టెం వెంకటేష్, రామ్మూర్తి, శ్రీనివాసులు, పరంధామ యాదవ్, సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వైకాపా నేత



వైకాపా నుంచి టిడిపిలో చేరిన వారికి కండువాతో ఆహ్వానిస్తున్న సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 2 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ మండలం పరిధిలోని ముద్దినాయన పల్లి పంచాయితీ పరిధిలోని వెంకటంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి పార్టీ ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీ చంద్రబాబునాయుడు విధి విధానాలు నచ్చి తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర ్యంలో 5 కుటుంబాలు నాయకులు మంజునాయక్, నరేష్‌నాయక్, నగేష్‌నాయక్, షరీప్, రమేష్‌నాయక్, తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముద్దినాయనపల్లి తెలుగుదేశంపార్టీ నాయకులు గాలి నరసింహులు, భీమలింగ చౌదరి హరికృష్ణ, ఓబుళపతి, మహేం ద్ర, అమరేష్, వన్నూరుస్వామి, వెంకటేషులు, కొండాపురం ఏకగ్రీవ సర్పంచు లాల్ కృష్ణ, వై.సుధాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 50వేలకు తగ్గకుండా మెజారిటి

కాలవ ధీమా....

- మెండుగా ప్రజల ఆశీస్సులు...
- అన్ని మండలాల్లో సమపాళ్లల్లో అభివృద్ధి... - బాలికల విద్యకు చేయూత...



కుటుంబ సభ్యులతో కలిసి ఆంజినేయస్వామికి పూజలు జరిపిస్తున్న మాజీ మంత్రి కాలవ

**డి.హీరేహాళ్, మార్చి 02 ప్రభాతవార్త:**

రాయదుర్గం నియోజకవర్గంలో తాను 50వేల పైచిలుకు మెజారిటితో గెలవబోతఉన్నానని, అలాగే పదేళ్లకు సరిపడా అభివృద్ధి ప్రణాళికను త్వరలోనే విడుదల చేస్తానని రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆయన డి.హీరేహాళ్ మండలంలోని మురడి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజినేయస్వామి దివ్యాశీస్సులతో, వాల్మీకి మహర్షి వాత్సల్య పూరిత ఆశీస్సులు, కురుబల తొలి ఆశీస్సులతో లాంఛనంగా ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ తాను 2024-29 మధ్యకాలంలో భైరవాని తిప్ప ప్రాజెక్టు క్రిష్ణజలాలతో కళకళలాడే విధంగా చేస్తానన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులను కూడా పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. ఉంతకల్లు రిజర్వాయరు పనులను ప్రారంభించడంతో పాటు 2034లోపు ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాయదుర్గం నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరందించే బృహత్తర కార్యక్రమాన్ని 2024-29మధ్య కాలంలో 80శాతం పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువల పనులన్నీ చంద్రబాబునాయుడి ఆశీర్వాదంతో పూర్తి చేయడానికి బలంగా కృషి



కరపత్రాలు పంచి ఎన్నికల శంఖారావం ప్రారంభించిన కాలవ

సల్పుతానని ప్రజానీకానికి స్పష్టత ఇచ్చారు. గుమ్మఘట్ట మండలంలోని గోనబావిలో అర్థంతరంగా ఆగిపోయిన బాలికల బీసీ ఆశ్రమ పాఠశాల భవనాలను పూర్తి చేస్తానన్నారు. అలాగే డి.హీరేహాళ్ మండల కేంద్రంలో బాలికల ఆశ్రమ పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మిస్తానని తెలిపారు. ఈ మండలంలో

మిగతా 4లో...

# జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సాయాన్ని గుర్తు పెట్టుకోవాలి

- జగన్ ఉన్నన్ని రోజులు మహిళల కళ్లల్లో కన్నీళ్లు రాకుండా చూసుకుంటారు
- వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- రాప్తాడు మహిళలకు ఇంటి పట్టాల పంపిణీలో ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ఇంటిపట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**రాప్తాడు, మార్చి 2 ప్రభాతవార్త**

జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సాయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. జగన్ ఉన్నన్ని రోజులు మహిళల కళ్లల్లో కన్నీళ్లు రాకుండా చూసుకుంటారు. ఇంత భరోసా కల్పిస్తున్న నాయకుడిని మళ్లీ ఆశీర్వదించాలి. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. గత ఎన్నికల్లో రాప్తాడులో 25 వేల మంది ఓట్ల మెజార్టీతో మీ బిడ్డ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని గెలిపించారు. ఈ సారి కూడా మంచి మనస్సుతో బంపర్ మెజార్టీతో గెలిపించాలని రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాప్తాడు ఎంపిడిఓ కార్యాలయంలో మహిళలకు ఇంటి పట్టాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతులు మీదుగా 1003 మంది మహిళలకు పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్‌కు లబ్ధిదారులకు రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే భరిస్తోంది. ఇళ్ల పట్టాల పేరుతో వైఎస్.జగన్ రాష్ట్ర వ్యాప్తంగా అక్క చెల్లెమ్మలకు లక్ష కోట్ల విలువైన ఆస్తులు పంపిణీ చేశారు. గతంలో ఏ ప్రభుత్వమైనా ఈ స్థాయిలో ఆస్తి పత్రాలు పంపిణీ చేసిందా..? అని ఎమ్మెల్యే అడగగా ఏ ప్రభుత్వమూ ఇవ్వలేదని మహిళలు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆడపడుచునూ తన సొంత అక్క చెల్లెమ్మలుగా భావించాడు కాబట్టే 31 లక్షల మంది మహిళలకు ఇంటి పట్టాలు మంజూరు చేశారు. 22 లక్షల మందికి పక్కా ఇళ్ల మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## బలగంతో ఎన్నికల బరిలోకి... ప్రచారంతో ఓటర్ల మదిలోకి..!

- కుటుంబ సభ్యులకు కీలక బాధ్యతలు
- ప్రత్యర్థుల వ్యూహాలపై డేగకన్ను



అభివాదాలతో అభిమానం సంపాదించుకుంటున్న పెద్దారెడ్డి

**తాడిపత్రి,మార్చి2, ప్రభాతవార్త**

ఎన్నికలకు ఇక 45 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన కుటుంబ సభ్యులకు కీలక బాధ్యతలు అప్పగించి తన బలగంతో బరిలో దూసుకుపోతున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలోనే సంచరించడంలో ప్రత్యర్థులు దరిలోకి కూడా రాలేని పరిస్థితులు నెలకొన్న

మిగతా 2లో...

## ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ 80 % పూర్తి చేయడం జరిగింది

- జిల్లా కలెక్టర్ పి.అరుణబాబు

**పుట్టపర్తి, మార్చి 2 ప్రభాతవార్త**

విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్ అండ్ అసైన్డ్ భూములు, హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్స్, పీ అండ్ ఆర్డి, ఎన్‌ఆర్‌ఈజిఎ కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, పరిశ్రమల శాఖ-ఎంఎస్‌ఎంఈ క్లస్టర్‌లకు భూ కేటాయింపు, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.వహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్‌లోనే వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ 80 శాతం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మి గిలిన ప్రత్యేక డ్రైవ్ పెట్టి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాకు 4,92,211 ఆరోగ్యశ్రీ క ఆర్డులు రావడం జరిగింది. ఈకెవైసి ద్వారా 4,00451 కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిఆర్‌డిఏ పిడి హౌసింగ్ ఇన్‌చార్జ్ నరసయ్య, పంచాయితీరాజ్ ఎస్సీ గోపాల్‌రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి సుబ్బారావు, ఆర్ అండ్ బి రషీద్ ఖాన్, జిల్లా పంచాయితీ అధికారి విజయ్‌కుమార్‌రెడ్డి, డిఎంహెచ్ఓ ఎస్‌వి.కృష్ణారెడ్డి, సీపీఓ విజయ్‌కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఐపిఎల్ తరహా క్రికెట్ టోర్నీ గొప్ప విషయం

- జిల్లా కలెక్టర్ గౌతమి



టోర్నీ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం, మార్చి 02, ప్రభాతవార్త బ్యూరో:**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఐపిఎల్ తరహా క్రికెట్ టోర్నీ నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని అనంతపురంజిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. శనివారం అనంపతురం నగరంలోని ఆర్‌డిటి క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి జరల్నిస్టు క్రికెట్ యూనిటీ కప్-2024 ముగింపు కార్యక్రమంను ఎపిడబ్ల్యూజెయు అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షతన నిర్వమించారు. శనివారం టోర్నీ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టు క్రికెట్ టోర్నీ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు మచ్చా రామలింగారెడ్డి కృషి అభినందనీయమని, ఎంతో ఒత్తిడితో కూడుకున్న వృత్తిలో ఉన్న జర్నలిస్టులకు మానసిక ఉల్లాసంతోపాటు ఆటవిడుపుగా ఈ టోర్నీ నిలిచిందన్నారు. ఇందుక అనంతపురం ఆర్‌డిటి మైదానం వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో...





గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేస్తున్న దృశ్యాలు

02ATP27_02ATP27.qxd 02-03-2024 PM 11:27 Page 1



## వేణురెడ్డిని కలిసిన వస్త్ర వ్యాపారులు

హిందూపురం, మార్చి 2 ప్రభాతవార్త



వేణురెడ్డిని కలిసిన రెడీమేడ్ క్లాత్ షోరూం అసోసియేషన్ సభ్యులు

హిందూపురం వైసిపి నాయకుడు వేణురెడ్డిని శనివారం పార్టీ కార్యాలయంలో హిందూపురం రెడీమేడ్ క్లాత్ షోరూం అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపి అభ్యర్థి శాంతమ్మల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వ్యాపారులను కోరారు. ఈ కార్యక్రమంలో వస్త్ర వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

హిందూపురం టౌన్, మార్చి 2 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న శ్రీపరిపూర్ణానందస్వామి

పట్టణంలోని ఎస్‌డిజిఎస్ కళాశాలలో ఆదివారం జరగనున్న జాబ్‌మేళాను హిందూపురం పార్లమెంట్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీపరిపూర్ణానందస్వామి కోరారు. శనివారం హెచ్‌డిజిఎస్ కళాశాలలో శ్రీపరిపూర్ణానందస్వామి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాకు ఇప్పటికే 6 వేల మందికిపైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఆదివారం జరిగే జాబ్‌మేళాలో పాల్గొన్న వారికి సెలెక్ట్ అయిన వెంటనే అక్కడే అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరోద్యగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మిని స్ట్రీ ఆఫ్ సెంట్రల్ సీడ్ అగ్రికల్చర్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దీపికను కలిసిన జెసిఎస్ కన్వీనర్లు

హిందూపురం టౌన్, మార్చి 2 ప్రభాతవార్త



దీపికకు కృతజ్ఞతలు తెలుపుతున్న కన్వీనర్లు

హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికను శనివారం పార్టీ కార్యాలయంలో జెసిఎస్ కన్వీనర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెసిఎస్ కన్వీనర్లు దీపికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతిరెడ్డి, కౌన్సిలర్ ఆసిఫ్, నాగమణి, బాబురెడ్డి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం స్వాదీనం

బ్రహ్మసముద్రం మార్చి 02 ప్రభాతవార్త,

మండంలోని ఎరడికెర చెక్‌పోస్టు సమీపంలో బోయ బసవరాజు అనే వ్యక్తి కర్నాటకా మద్యం 60 టెట్రాప్యాకేట్లు అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు యస్‌ఐ పరశురాముడు తెలిపారు. అరెస్ట్‌చేసి కేసునమోదు చేసినట్టు తెలిపారు.

## పల్స్‌పోలియోపై అవగాహన ర్యాలీ

బ్రహ్మసముద్రం మార్చి 02 ప్రభాతవార్త,



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపిడీఓ

3తేదీ ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంపై మండల కేంద్రంలో విధ్యార్థులు, హస్పెటల్ సిబ్బందితో కలిసి ఎంపిడీఓ దాసా నాయక్ అవగాహన ర్యాలీ పిర్వహించారు. 5 సంవత్సరాలలోపు ప్రతి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించండి అంటూ ర్యాలీ నిర్వహించారు. వేపులపర్తిలో విధ్యార్థులతో కలిసి వైధ్యసిబ్బంది, వైసీపి నాయకులు మంజునాథ, శరణప్ప పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## గుర్తుతెలియని వాహనం ఆటోను డీకోనడంతో పలువురికి గాయాలు

బ్రహ్మసముద్రం మార్చి 02 ప్రభాతవార్త,



బోల్తాపడ్డ ఆటో దృశ్యం

మండలంలోని నాగిరెడ్డి పల్లి గొంచిరెడ్డిపల్లి గ్రామాల మధ్య గుర్తుతెలియని వాహనం డీకోని ఆటోబోల్తా పడి సలువురికి గాయాలైనట్టు యస్‌ఐ పరశురాముడు తెలిపారు. బ్రహ్మసముద్రం నుండి కళ్యాణదుర్గం వెళ్తున్న అటోను గుర్తుతెలిని వాహనం డీకొనడంతో అటోలోవున్న పలువురికి గాయాలైన విషయం తెలుసుకొన్న స్థానికులు వారిని ప్రభుత్వహాస్పత్రికి తరలించారు.

## పోలియో చుక్కలను సద్వినియోగం చేసుకోండి...

రాయదుర్గం, మార్చి 02 ప్రభాతవార్త:



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జీరో నుండి ఐదు సంవత్సరాలలోవు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ప్రభుత్వ వైద్యురాలు మాధవి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పల్స్ పోలియో ఇన్‌చార్జ్ అజహర్‌ఖాన్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ పాల్గొని ర్యాలీని ప్రారంబించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి వినాయక సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ఇన్‌చార్జ్ మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయడానికి 31కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 7.30గంటల నుండి సాయంకాలం వరకు పోలియో చుక్కలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మరసటి రోజు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలను వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు పల్స్‌పోలియో...

రాయదుర్గం రూరల్, మార్చి 02 ప్రభాతవార్త:

మండలంలో నేడు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారులు రామాంజినేయులు తెలిపారు. ఆదివారం నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా 28 గ్రామాలకు 36బూతులుగా 148మంది సిబ్బందితో ఒక మోబైల్ టీం ఏర్పాటుచేసి 0 నుండి 5సంవత్సరాల పిల్లలకు ఉదయం 6గంటల నుండి సాయంకాలం 6గంటల వరకు పోలియో చుక్కలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో బండి క్రిష్టప్ప

డి.హీరేహాళ్, మార్చి 02 ప్రభాతవార్త:



నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బండి క్రిష్టప్ప

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప రాయదుర్గం పట్టణంలోని గ్యాస్‌గోడౌన్ ప్రాంతంలో నూతన గృహప్రవేశం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం ఆయన మిత్రులు న్యాయవాది. సూర్యజాన్సన్ నూతన గృహ ప్రవేశంకు హాజరై న్యాయవాధి దంపతులకు అభినందనలు తెలిపారు. ఆయన మిత్రులు న్యాయవాధి రఘునాయక్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారులు గాజుల భీమరాజులు, గొల్ల రాములతో కలిసి స్వామివారికి పూజలు చేసి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ నేపథ్యంలో న్యాయవాధి దంపతులు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులను సన్మానించారు. అనంతరం పట్టణంలోని కోట ప్రాంతంలో మారెమ్మ దేవాలయం వద్ద నిర్మాణంలో ఉన్న వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్దరణ పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న వివిధ రకాల పనుల వివరాలను మేస్త్రీలను విచారించి తెలుసుకొని పనులను సకాలంలో పూర్తి చేయాలఎని భవన నిర్మాణ కార్మికులకు ఆయన సూచించారు.



వాల్మీకి కళ్యాణ మండపంను పరిశీలిస్తున్న బండి క్రిష్టప్ప....

## నరసింహస్వామికి ప్రత్యేక పూజలు..

రాయదుర్గం రూరల్, మార్చి 02 ప్రభాతవార్త:



ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారు

మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి శనివారం సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామివారికి గంగాబిషేకం, తైలాబిషేకం, పుష్పాబిషేకం, పంచామృతాబిషేకం, మహా మంగళహారుతులు గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ ఆధ్వర్యంలో అర్చకులు సుబ్రమణ్యం స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్ధ ప్రసాదం వినియోగించారు. ఈ సందర్బంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టు ప్రక్కల గ్రామాలు, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తాదులు తరలివచ్చారు.

## నన్ను ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తా.... మెట్టు

రాయదుర్గం, మార్చి 02 ప్రభాతవార్త:



ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా దుర్గం అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి...

నియోజకవర్గం ప్రజలు నన్ను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని రాయదుర్గం వైయస్‌ఆర్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని 28, 29, 30వ వార్డులో ఇంటింటికి మెట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన ఇంటింటా తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన ఐదుసంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ ను ఎంతో అభివృద్ధి చేశాడని, అనేక పథకాలు తీసుకువచ్చి ప్రజలకు అందించాడన్నారు. నాపై నమ్మకంతో నియోజకవర్గం అభ్యర్థిగా నన్ను నియమించాడని ఆయన నమ్మకాన్ని వంము చేయకుండా నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేశారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలే వైయస్‌ఆర్ పార్టీని గెలిపిస్తాయని, ప్రజలు ఇప్పటికే వైసీపీ పార్టీకి అండగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల ఆదారాబిమానాలు చూపిస్తున్నారని, రాయదుర్గంలో వైసీపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యేగా నన్ను, ఎంపిగా శంకర్‌నారాయణను, ముఖ్యమంత్రిగా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలు దృడనిశ్చయంతో ఉన్నారన్నారు. నియోజకవర్గంలో వైకాపాపార్టీ గెలవడం ఖాయమని, మరోసారి రాయదుర్గం మరింత అభివృద్ధి చెదడం ఖామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ ఛైర్మెన్ వలీబాషా, శ్రీనివాస్‌యదవ్, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, వార్డు ఇన్‌చార్జ్ వైజాగ్ రిబ్కా, వైజాగ్‌రవి, చేనేత జిల్లా అధ్యక్షులు చుంచుల నాగప్ప, కొంతం దేవరాజు, పొరాళ్ల శివ, పొరాళ్ల గోవిందరాజులు, గౌని శ్రీరామ్‌రెడ్డి, గౌనీ లావణ్య, శ్రీలక్ష్మి, తట్టే మంజునాథ్, పైతోట సంజీవ, ఐనాపురం మంజునాథ్, పైతోట రఘు, శ్రీనివాస్‌రెడ్డి, గోరంట్ల సత్యనారాయణ, హంపారెడ్డి, మాధవరెడ్డి, నిజాం, నజీర్, రఘురామ్, జానకిరామ్, అల్తాఫ్, బాలకృష్ణ, వార్డు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వారోత్సవాలు

కంబదూరు,మార్చి 2,ప్రభాతవార్త:



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని అండేపల్లి గ్రామంలో శనివారం ఆర్డిటీ ఆధ్వర్యంలో మహిళా దానోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇల్లాలి వెలుగు ఇంటికి వెలుగు అని పేర్కొన్నారు. వారు పుర వీధుల్లో ర్యాలీ చేపడుతూ మహిళా దినోత్సవ అవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భీమసేన, సిఓ పుల్లమ్మ, మండల సమైక్య లీడర్ పద్మక్క, విబీటి వెంకటలక్ష్మి, సిడీసీ మెంబర్ గాలి గంగన్న, పాతన్న, మలారప్ప, గంగన్న, అమృత, తిమ్మక్క, వార్డు మెంబర్ శ్రీలత తిప్పేస్వామి, వాంటీర్ సుధారాణి, హరికుమార్, హరికృష్ణ తదితరులు పాల్గన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

కంబదూరు,మార్చి 2,ప్రభాతవార్త:



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండలం తిమ్మాపురం గ్రామంలోని వైద్య సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ నెల 3వ తేదిన జరిగే పోలియో చుక్కల కార్యక్రమంపై శనివారం ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికీ కూడా పోలియో చుక్కలు వేయించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున ఇతరులు పాల్గొన్నారు.

## గణేష్ పీర్ల మండపం నిర్మాణానికి వైసీపీ నేత రూ.4 లక్షలు విరాళం

హిందూపురం, మార్చి 2 ప్రభాతవార్త



రామాంజిని సత్కరిస్తున్న దృశ్యం

పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో శనివారం దాదాపు రూ.4 లక్షల సొంత వ్యయంతో వైసీపీ నాయకులు ఎం.హెచ్. రామాంజి ఒక చోట గణేష్/పీర్ల మండపం నిర్మాణానికి భూమి పూజ పనులు ప్రారంభించారు. పీర్ల దేవుళ్లను రేకుల షెడ్డులోనే ఏర్పాటు చేస్తామని శాశ్వత మండప నిర్మాణంచేసేందుకు సాయం చేయాలని 40 ఏళ్లుగా రాజకీయ నాయకులను కోరుతున్నా ఎవరు పట్టించుకోలేదని కమిటీ ప్రతినిధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను వైసీపీ నేత ఎం హెచ్ రామాంజి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి విరాళం అందించడానికి ముందుకు రావడం హర్షనీయమని కమిటీ బృందం సభ్యులు ఆంజినేయులు, మంజునాథ్, బాబాజాన్, శ్రీరాములు, గౌస్, హుమయున్‌సాబ్, ఇర్ఫాన్, రఫిక్, బాబయ్య, సురేష్‌రెడ్డి, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. వినాయక చవితి సమయంలో గణేష్ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేస్తామని, ఇదే మండపంలో పీర్ల పండుగ సమయంలో పీర్ల దేవుళ్లను నెలకొల్పుతామని అన్నారు. తమ సామరస్యానికి అద్దం పట్టేలా ఒకే ప్రదేశంలో వేరువేరు పండుగల్లో ఇక్కడ పూజలు జరిగేలా ఏర్పాటు చేయనున్నామన్నారు. కాగా అప్పటికప్పుడు మూడు ట్రాక్టర్ల సిమెంట్, ఇటుకలను తెప్పించి దాత రామాంజినేయులు స్వయంగా వాటిని అందిస్తూ నిర్మాణ పనుల్లో పాల్గొన్నారు.



పనుల ప్రారంబిస్తున్న దాత

## ఎస్సీ,ఎస్టీ జేఏసి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం

కంబదూరు,మార్చి 2,ప్రభాతవార్త:



అవగాహన కార్యక్రమం దృశ్యం

మండల పరిధిలోని కూరాకులపల్లి గ్రామంలో శనివారం స్థానిక ఎస్సీ కాలనీలో ఎస్సీ,ఎస్టీ దళిత గిరిజన సంఘాల జేఏసి ఆధ్వర్యంలో ఓ మాదిగ మేలుకో అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తూన్న నేపథ్యంలో ఓటు హక్కు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. బహుజనుల సంక్షేమాన్ని కోరే నాయకులనే ఉన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,జేఏసి మండల అధ్యక్షులు డాబా రమేష్, ఉపాధ్యక్షుడు గోపాల్, చెన్నంపల్లి గణేష్, గంగన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## బలగంతో ఎన్నికల బరిలోకి... ప్రచారంతో ఓటర్ల మదిలోకి..!



ఆర్థిక సాయాలతో, అభ్యర్థనలతో సాగుతున్న హర్షవర్ధన్‌రెడ్డి ప్రచారం

**మొదటిపేజి తరువాయి...** నేపథ్యంలో కుటుంబ సభ్యులను, ప్రధాన అనుచరులను రంగంలోకి దింపి ఓటర్ల మదిలో స్థానం సంపాదించుకుంటున్నారు. మారుతున్న సమీకరణలు, చర్చలు, వ్యూహ ప్రతివ్యూహాలు అన్నీ కుటుంబ సభ్యులు, నమ్మినబంట్లతోనే చర్చిస్తూ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

**- ఏం కావాలి..ఏం చేయాలి..!**

ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కొంటూనే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వీలైన అన్ని మార్గాలను అనుసరిస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా, ఎమ్మెల్యేగా ఏమి చేశారు, ఇక ముందు ఏమి చేస్తారో వివరిస్తూ తమ ప్రభుత్వం వస్తే ప్రజలకు ఏలాంటి ప్రయోజనం ఉంటుందో విశదీకరిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. పార్టీలో క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతోంది, లోటుపాట్లు ఎక్కడున్నాయి..పార్టీ ఎక్కడ బలహీనంగా ఉంది..అలకలు ఎక్కడెక్కడున్నాయి..వాటిని ఎలా అధిగమించాలి అనేటు వంటి అంశాలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. పోల్ మేనేజ్‌మెంట్‌పై తన కుమారులకు ప్రధాన బాధ్యతలు అప్పగించి అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు పోయేలా ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఇప్పటి వరకు ఏయే పనులు చేశాం..ఇంకా ఎలాంటి పనులు చేయాల్సి ఉందో లెక్కలేస్తూ వాటిని నెరవేర్చేందుకు మరోసారి అవకాశం ఇవ్వాల్సిందిగా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

**- ప్రత్యర్థుల వ్యవహారాలపై డేగకన్ను**

ముఖ్యమైన కార్యకలాపాలను పక్కాగా కొనసాగించేలా పావులు కదుపుతూనే ప్రత్యర్థుల వ్యవహారాలపైనా ఎమ్మెల్యే దృష్టి పెడుతున్నారు. ఇటీవల యాడికి మండలంలో ప్రత్యర్థుల తరపున రాజకీయాల్లో దూసుకుపోవాలనే ఆలోచనతో పరుగులు పెడుతున్న ఓ నాయకుడి కదలికలపై ఎమ్మెల్యే వర్గం పూర్తిగా దృష్టి సారించింది. తన తండ్రి పేరుతో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ ద్వారా సామాజిక సేవలు విస్తృతం చేసి, తద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలనే ఆ ద్వితీయ శ్రేణి నాయకుని ఆలోచనల లోతు పాతులపై ఆరా తీస్తున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 20 కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటిలో శిక్షణ పొందిన దాదాపు 2 వేల మందికి 50 శాతం రాయితీతో కుట్టు యంత్రాలు ఇవ్వాలనే ఆ ద్వితీయ శ్రేణి నాయకుని ఆలోచన వెనుక నామమాత్రపు పెట్టుబడి కూడా లేదనే విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకొని పోవాలని కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఎక్కడో పంజాబ్‌లో ఉన్న ఓ ట్రస్టు పేరుతో రూ. 3 వేలకు(చిన్నవి), రూ. 5 వేలకు(పెద్దవి) తయారవుతున్న నాసిరకం యంత్రాలను ఇక్కడికి తీసుకొని వచ్చి, రాయితీతో అందిస్తున్నామని చెబుతూ వాటిని అదే ధరకు శిక్షణ పొందిన మహిళలకు అంటగడుతున్నారనే విషయాన్ని పూర్తి ఆధారాలతో ఎమ్మెల్యే వర్గం సేకరించిందని తెలుస్తోంది. కుట్టు శిక్షణ ఉచితంగా ఇప్పిస్తున్నామని, సగం ధరకే కుట్టు మిషన్ ఇప్పిస్తున్నామని నమ్మబలికి ఇటీవల రాజకీయ ర్యాలీకి మహిళలను పెద్ద ఎత్తున తరలించారనే విషయాన్ని కరపత్రాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని పోనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**- ఏ వర్గం ఎటువైపు..!**

ఏ వర్గం ఓట్లు ఎటువైపు ఉన్నాయి..ఆ ఓట్లు ఏ విధంగా తమకు అనుకూలంగా మారే అవకాశాలున్నాయి..ప్రత్యర్థుల బలాన్ని చీల్చేందుకు మార్గమేదైనా ఉందా అనే అంశాలను క్షేత్రస్థాయిలో ఆరా తీస్తున్నారు. యాడికి మండలంలో బలిజ, ఎరుకల, నాయీ బ్రాహ్మణ వర్గాలకు స్థలాలు, నిర్మాణాలకు విరాళాలు ఇవ్వడమే గాక, వివిధ వర్గాల శ్మశానవాటికల్లో మౌళిక వసతుల కల్పనను కూడా ఆయా వర్గాలకు గుర్తు చేస్తున్నారు. ఉద్యోగ రీత్యా ఇతర రాష్ట్రాల్లో ఉంటూ తమ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓటర్లను పోలింగ్ రోజు ఓటింగ్‌కు రప్పించే మార్గాలపై విస్తృత చర్యలు చేపడుతున్నారు. వారి చరవాణి నంబర్లను సేకరించి ఇప్పటి నుంచే స్థానిక నాయకులు వారితో మాటామంతి కొనసాగిస్తూ వారి ఓట్లను ఉపయోగించుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు.

## రా కదలిరా.. బహిరంగ సభ విజయవంతం చేయండి

### - పార్టీ శ్రేణులకు శ్రీరామ్ సూచన

ధర్మవరం రూరల్, మార్చి 2 ప్రభాతవార్త



పరిటాల శ్రీరామ్

ఈ నెల 4వ తేదిన పెనుకొండలో జరిగే రా.. కదలిరా.. బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సభ విజయవంతం అయ్యేలా నాయకులు కార్యకర్తలు ఏర్పాట్లు పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. ఎన్నికల్లో చంద్రబాబు అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నారని సత్యసాయి జిల్లాలో జరగబోయే సభకు హై లెట్‌గా నిలిచే విధంగా ఉండాలన్నారు. ప్రతి కార్యకర్త నాయకుడు దీనిని, బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ బహిరంగ సభకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలు తరలివచ్చేలా చూడాలన్నారు. ఇప్పటికే ఎన్నికల మేనిఫెస్టోపై మంచి స్పందన వచ్చిందని తాజాగా చంద్రబాబు మరిన్ని పథకాలు తీసుకొచ్చే అవకాశం ఉందని శ్రీరామ్ తెలిపారు. గతంలో నారా లోకేష్ పాదయాత్ర ధర్మవరం నియోజకవర్గంలో విజయవంతమైందని అదే తరహాలో చంద్రబాబు సభ కూడా విజయవంతం చేద్దామని శ్రీరామ్ టిడిపి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మూడు రోజు ప్రచారంలో పరిటాల జ్ఞాన

ధర్మవరం రూరల్, మార్చి 2 ప్రభాతవార్త



బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పరిటాల జ్ఞాన

తెలుగుదేశం పార్టీకి విజయం అందించేది మహిళలేనని పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 3వ రోజు 2వ వార్డులోని శాంతినగర్‌లో విస్తృతంగా పర్యటించారు. మున్సిపల్ కార్యాలయం దగ్గర నుంచి తన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలతో మమేకమవుతూ ముందుకు సాగారు. కాలనీలో పరిటాల జ్ఞానకి ఘన స్వాగతం లభించింది. బాబుషూరిటీ సిక్స్ పథకాల గురించి ఇంటింటా వివరిస్తూ ఆమె ముందుకు సాగారు. అన్ని చోట్ల ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. కొన్ని చోట్ల విద్యార్థులు, గృహిణులతో సమావేశమై వారి కష్ట సుఖాలను తెలుసుకున్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాల వలన మహిళలకు ఎంత లబ్ది చేకూరుతుందన్నది వివరించారు. ముఖ్యంగా అమ్మకు వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా వారి చదువులకు ఆర్థిక సాయం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతినెల 15 వందల ఆర్థిక సాయం వంటి పథకాలు ఉన్నాయని చెప్పారు. వాటి వలన మహిళలకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా జ్ఞాన మాట్లాడుతూ.. ధర్మవరంలో పర్యటిస్తున్న సమయంలో పరిటాల శ్రీరామ్‌పై ప్రజలు ఎంతో అభిమానం చూపిస్తున్నారని, ఓవైపు పరిటాల రవి కోతలుగా మరోవైపు శ్రీరామ్ బార్యగా ప్రజలు తనను ఆదరిస్తున్నారని అన్నారు. పరిటాల శ్రీరామ్ ఎమ్మెల్యే అయితే ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఇప్పటికే శ్రీరామ్ చేనేత కార్మికుల విషయంలో స్పష్టమైన హామీతో ఉన్నారని, ముఖ్యంగా మహిళలకు ఆర్థిక చేయూతనందించేందుకు స్టిచ్చింగ్ యూనిట్లను తీసుకొస్తారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని, మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

## గుంతకల్లు టిడిపి అభ్యర్థిగా గుమ్మనూరు జయరామ్.?

**మొదటిపేజి తరువాయి...** కనిపిస్తోంది. కర్నూలు జిల్లా ఆలూరులో కూడా స్థానిక టిడిపి నేతలు జయరామ్ రాకను వ్యతిరేకిస్తుండటంతో గుంతకల్లు టిడిపి టికెట్‌ను జయరామ్‌కు ఇచ్చే అవకాశం ఉన నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నెల 4వ తేదిన గుమ్మనూరు జయరామ్ వైసీపీకి, మంత్రి పదవికి రాజీనామా చేసి అదే రోజు పెనుకొండలో జరిగే బహిరంగ సభలో కానీ, 5వ తేదిన విజయవాడలో చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరుతారని టిడిపి వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇదిలా ఉండగా మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను వైసీపీ నుంచి టిడిపిలోకి చేరుకోవడం పట్ల తెలుగుదేశం పార్టీలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో మంత్రి హోదాలో గుమ్మనూరు జయరామ్, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఆలూరులో పేకాట, ఇతర జూదాలు పెద్ద ఎత్తున నిర్వహించారని, అవినీతి అక్రమాలకు పెద్ద ఎత్తున పాల్పడ్డారని ఒక కంపెనీకి చెందిన 200 ఎకరాల భూములను తమ బంధువుల పేర్లతో కాజేశారని విమర్శలు వచ్చాయి. మంత్రి గుమ్మనూరు జయరామ్ అవినీతి అక్రమాలపై ఆలూరు ప్రాంతంలో టిడిపి తనదైన శైలిలో ఆందోళనలు కూడా చేసింది. అనంతపురం జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి కర్నూలు జిల్లాకు పార్టీ పరిశీలకుడిగా వ్యవహరిస్తున్నారు. పార్టీ పరిశీలకులు ప్రభాకర్‌చౌదరి, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, తదితర కర్నూలు జిల్లా టిడిపి నేతలు ఆలూరు ప్రాంతానికి గతంలో వెళ్లి మంత్రి జయరామ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో టిడిపి యువనాయకుడు నారా లోకేష్, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుపైనే మంత్రి గుమ్మనూరు జయరామ్ తనదైన శైలిలో ఆరోపణలు చేశారని టిడిపిలో చేరితే ఎమ్మెల్సీ పదవి ఇస్తానని లోకేష్ వైసీపీలో చేరితే డివిజన్‌స్థాయి పదవి ఇస్తానని గుమ్మనూరు జయరామ్ ఆరోపణలు చేసినట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. చివరకు ఆలూరు ప్రాంతంలో టిడిపి కార్యకర్తలకే కాకుండా వైసీపీ కార్యకర్తలపై కూడా కేసులు నమోదు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. అలాంటి మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గం టికెట్ ఇస్తుండటం గుంతకల్లు ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. రాజకీయాల్లో ఏదైనా జరుగుతుందంటే ఇదే కాబోలు అని గుమ్మనూరు జయరామ్ సంఘటనను గుర్తు చేస్తున్నారు.

## జర్నలిస్టులకు ఐపిఎల్ తరహా క్రికెట్ టోర్నీ గొప్ప విషయం

**మొదటిపేజి తరువాయి...** ఫైనల్స్‌లో గెలిచిన కడప జట్టుకు, అలాగే రన్నరప్‌గా నిలిచిన వైజాగ్ జట్టుకు కలెక్టర్ ట్రోఫీలను అందించారు. దీంతో పాటు అత్యుత్తమ ప్రతిభ కనబరచిన బ్యాట్స్ మెన్, బెస్ట్ బౌలర్, మ్యాన్‌ఆఫ్‌ద మ్యాచ్, మ్యాన్‌ఆఫ్‌ద సీరీస్ ట్రోఫీలను, అలాగే టోర్నీలో పాల్గొన్న అన్ని టీములకు జ్ఞాపికలను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి ఆసుపత్రి ఎండి అంకే ముత్యాలు, సీనియర్ జర్నలిస్టు మార్కొండేయులు, నాగభూషణం, భోగేశ్వర్ రెడ్డి, రసూల్ తదితరులతో పాటు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఖాన్, విజయరాజు, షాకీర్, రఘు, శ్రీకాంత్, చక్రి, భీమా శివప్రసాద్, రవి, సాదిక్, శ్వర్ చక్రి త్యాకరాజు, సాయి, వలీ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లకు ఉచిత రిజిస్ట్రేషన్ కల్పిస్తున్న ఘనత సిఎం జగన్‌దే

-మేయర్ మహమ్మద్ వసీం



లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న మేయర్

అనంతపురం, మార్చి 02 ప్రభాతవార్త

పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా వారి ఇళ్ల స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తూ లబ్దిదారుల పేరుమీద ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. శనివారం నగరంలోని 32వ డివిజన్‌లోని 45వ సచివాలయంలో 162 మంది లబ్ధిదారులకు మేయర్ చేతుల మీదుగా ఇంటిపట్టాలు అందజేశాడు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో అనంత వెంకట్రామిరెడ్డి సహకారంతో 23వేల మంది పేదలకు ఇంటిపట్టాలు అందజేయడం ఎంతో అభినందనీయమన్నాడు. వీరందరికీ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి వారికి సర్వహక్కులు కల్పించి స్వంతం చేయడం ఎంతో శుభపరిణామన్నాడు. భవిష్యత్తులో వీరందరూ క్రయ,విక్రయాలు చేసుకునేందుకు ఎంతో వీలుగా వుంటుందన్నారు. మరోసారి నగర ప్రజలు రాబోయే ఎన్నికల్లో అనంత వెంకటరామిరెడ్డిని గెలిపించి నగర అభివృద్ధికి తోడ్పాటు కల్పించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశాడు.

## తాగునీటి పంపింగ్ కోసం రెండు కొత్తమోటర్లు

-మేయర్ మహమ్మద్ వసీం



తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహిస్తున్న మేయర్, డిప్యూటి మేయర్లు

అనంతపురం, మార్చి 02 ప్రభాతవార్త

ప్రస్తుత వేసవిలో మంచినీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వుండేందుకు రెండు కొత్తమోటర్లు కొనుగోలు చేయడానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలు తెలిపారు. శనివారం మేయర్ ఛాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి కొత్తమోటర్లు కొనుగోలుకు తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు, కాలిపోయిన పాతమోటర్లు మరమ్మతులు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10వతేదీ లోపు పాతమోటర్లు మరమ్మతులు అవుతాయని, వాటిని తక్షణం అమర్చుతామన్నారు. రూ.2 కోట్లతో కొత్త మోటర్లు కొనుగోలు చేస్తామని, ఇందుకు సంబంధించి ఈఎన్‌సి ఆమోదం పొందామని, త్వరలో కౌన్సిల్‌లో అనుమతి తీసుకుని టెండర్లను ఆహ్వానించి కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ వుండాలని, ప్రతిరోజూ నివేదిక ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులైన సూర్యనారాయణ, చంద్రశేఖర్, బాబావలిలను ఆదేశించారు.

## బాలాజీ ఫార్మసీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థులు సమ్మేళనం

అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి

స్థానిక రుద్రంపేటలో గల బాలాజీ ఫార్మసీ కళాశాలలో ఈ శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు సుమారు 100 మంది హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ డా.పల్లె వెంకట కృష్ణ కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. తమ కళాశాల విద్యార్థులు సమాజంలో పలు బాధ్యతాయుతమైన ఉద్యోగులలో విధులు నిర్వర్తిస్తున్నారు అని అది తమకు చాలా గర్వకారణం అని కొనియాడారు. కళాశాల కోశాధికారి పల్లె సింధూర మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు అందరినీ కళాశాలలో తిరిగి కలుసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రత్యేక అధికారి డా.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. సమాజానికి బాధ్యతాయుత పౌరలని తయారు చేసే విధిగా తమ కళాశాల పని చ ఏసిందని అది మీ రూపంలో నిజమైంది విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీధర్ మాట్లాడుతూ.. విద్యార్థులను ఎల్లప్పుడూ తన సొంత బిడ్డలా భవించేవడినని, ఇప్పుడు అందరినీ ఇలా కలుసుకోవడం తన జీవితంలోనే ఒక మధురానుభూతి అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ తమ కళాశాల అంత కలియ తిరుగుతూ తమ మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని త ద్వారా విద్యార్థులు అందరూ ఆధునిక పద్ధతుల గురించి అవగాహన కల్పించి మెళకువలు నేర్చుకోవచ్చు అని ఆకాంక్షించారు.

## శ్రీ చైతన్యలో టీచర్స్ రిక్రూట్‌మెంట్

అనంతపురం న్యూటౌన్, మార్చి 2 ప్రభాతవార్త



ఏజీఎం సుబ్బారెడ్డి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ నెల 3, 9, 10వ తేదీల్లో అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యా సంస్థలలో టీచింగ్, నాన్ టీచింగ్ విభాగంలో రిక్రూట్‌మెంట్ జరుగుతుందని ఎజిఎం సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనంతపురం లాంటి కరువు జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించడానికి భారతదేశంలో నెంబర్ 1 విద్యా సంస్థ అయిన శ్రీ చైతన్య ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి తనవంతు తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు అందించడానికి ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ, హై స్కూల్స్‌కి చెందిన, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, సోషల్ పిటిపిలు కంప్యూటర్, అకౌంట్స్ స్టోర్ ఇన్‌చార్జ్, డీటిపి ఆపరేటర్స్, క్యాంపస్ ఎఓ, హాస్టల్ వార్డెన్స్ విభాగాలలో అర్హత, అనుభవం గల వారు ఈ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనవచ్చు అన్నారు. ఈ రిక్రూట్‌మెంట్ విధాన ప్రక్రియ అనంతపురంలో కమ్మభవన్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీస్ మీడియాం స్కూల్‌లో జరుగుతుందన్నారు. కావున అర్హత, అనుభవం ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9000997868, 9000097645కు సంప్రదించాలని కోరారు.

## ఓపెన్‌స్కూల్ పరీక్షల్లో ప్రలోభాలకు గురికావద్దండి

- జిల్లా గౌరవాన్ని కాపాడేలా విధులు నిర్వర్తించండి
- సిఎస్,డివోలకు డీఈవో బి.వరలక్ష్మి ఆదేశం



మాట్లాడుతున్న డీఈవో బి.వరలక్ష్మి

అనంతపురం న్యూటౌన్, మార్చి 2 ప్రభాతవార్త

ఈనెల 18 నుంచి జరిగే ఓపెన్‌స్కూల్స్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా, జిల్లా గౌరవాన్ని కాపాడేలా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని డీఈవో బి.వరలక్ష్మి సిఎస్, డివోలను ఆదేశించారు. శనివారం నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఓపెన్‌స్కూల్స్ పరీక్షల సిఎస్, డివోలకు పరీక్షల విధులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి డీఈవో బి.వరలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ఓపెన్‌స్కూల్స్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా, ఒకరు బదులు మరొకరు రాయకుండా చాలా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతి ఒక్కరు సెల్ ఫోన్లు,బ్యాగులను భయటే ఒక చోట భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓపెన్‌స్కూల్ పరీక్షలు రాయడానికి వచ్చే వారంతా పెద్ద వయసు వాళ్ల వస్తారని, అలాంటి వారిగా గౌరవంగా మాట్లాడాలన్నారు. భయట మెటీరియల్స్‌ను లోపలికి అనుమతించకూడదన్నారు. అభ్యర్థులు పరీక్షలు రాసేటప్పుడు ఎవ్వరిని ఇబ్బంది పెట్టకూడదని, అభ్యర్థులను క్షుణంగా తనిఖీ చేసి కేంద్రాల్లోకి పంపించాలని ఆదేశించారు. ఈ పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు పరీక్షల విధులు నిర్వర్తిస్తున్న వారంతా ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా, నిజాయితీగా తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. పరీక్షలు రాసేందుకు వచ్చే అభ్యర్థులకు బెంచీలు, లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అందరూ సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఏసి గోవిందునాయక్ మాట్లాడుతూ... ఈనెల 18వ తేదీ నుంచి ఓపెన్‌స్కూల్ పరీక్షలు మద్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల వరకు జరుగుతాయన్నారు. పదో తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఐదు సెంటర్లు ఏర్పాటు చేశామని, మొత్తం 955 మంది అభ్యర్థులు హాజరుకాబోతున్నారన్నారు. అలాగే ఇంటర్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 12 సెంటర్లు ఏర్పాటు చేశామని, మొత్తం 2794 మంది అభ్యర్థులు హాజరుకాబోతున్నారని తెలిపారు. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బికెఎస్ ఎంఈవో-2 లింగానాయక్, డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, ముట్టాల హైస్కూల్ హెచ్ఎం డి.లక్ష్మినారాయణ పరీక్షల విధులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం సిబ్బంది కె.ఓబుళపతి, ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయడానికి సర్వ సిద్ధం



అనంతపురం, మార్చి02 ప్రభాతవార్త

నగరంలో నేడు ఆదివారం చిన్నారుల (0-5ఏళ్లు)కు పల్స్‌పోలియో చుక్కలు వేయడానికి నగరపాలకసంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం సర్వం సిద్ధం చేసింది. నగరంలోని 3 లక్షల జనాభా, 66527 నివాసాలకు గాను 34వేల చిన్నారులకు లక్ష్యంగా పోలియో చుక్కలు వేసి భవిష్యత్‌లో పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు 12 బూత్‌లకు గాను 244 మంది టీమ్ సభ్యులు, 15 సూపర్‌వైజర్లు ,14 వాహనాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా బస్టాండు, రైల్వేస్టేషన్లు, ఇతరత్రా ప్రాంతాల్లో చిన్నారులతో ప్రయాణం చేసే వారికోసం ప్రత్యేక బృందాలు ఏర్పాట్లు చేసి వందశాతం పల్స్‌పోలియో చుక్కలు వేయడానికి అధికారయంత్రాంగం పకడ్బందీగా చర్యలు చేపట్టింది. చిన్నారుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో బారీన పడకుండా భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కమిషనర్ మేఘస్వరూప్ విజ్ఞప్తి చేశారు.

## నేత్రదానం అభినందనీయం

- కమిషనర్ మేఘస్వరూప్



నేత్రదానం చేయడానికి వచ్చిన వారికి ప్రశంసాపత్రాలను అందజేస్తున్న కమిషనర్

అనంతపురం, మార్చి 02 ప్రభాతవార్త

నేత్రదానం చేయడం ఎంతో పుణ్యకార్యం అని మరణానంతరం కూడా మన నేత్రాలు మరో ఇద్దరికి ఉపయోగపడతాయని కమిషనర్ మేఘస్వరూప్ కొనియాడారు. శనివారం నగరపాలక సంస్థలో కమిషనర్ ఛాంబర్‌లో సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రికి నగరపరిధిలోని ఎ.ధనలక్ష్మి, టి.రాజ్యలక్ష్మిల కుటుంబసభ్యులకు కమిషనర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేత్రదానం చేయడం ద్వారా మరణానంతరం మృతుని నేత్రాలు ఈ లోకాన్ని చూపేలా ఇరువురి అంధులకు చూపునివ్వడంతో పాటు వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతారని, కావున ఇటువంటి బృహత్తర కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాలు చేపడుతున్న సాయిట్రస్టును ఆయన అభినందరించారు. ఈ సందర్భంగా సాయిట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ విజయసాయి కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా 746 మంది నేత్రదానం చేశారని, మరణానంతరం ఎవరైనా నేత్రదానం చేయదలిస్తే ఫోన్ నంబరు: 8712345520ను సంప్రదించాలన్నారు.

## ఛలో అమరావతికి తరలిరండి

- ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి రామాంజినేయులు



ఛలోఅమరావతి కరపత్రలను విడుదల చేస్తున్న ఎంఆర్పిఎస్‌నాయకులు

బుక్కరాయసముద్రం మార్చి 2 ప్రభాతవవార్త

హలో వికలాంగుల సోదరులారా అమరావతిలో మార్చి 9న వికలాంగుల సమస్యల పై ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ చేపట్టిన వికలాంగుల మహాగర్జనకు తరలి రావాలని ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజినేయులు పిలుపునిచ్చారు.శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్అంబేద్కర్ విగ్రహాం వద్ద కరపత్రలు విడుదల చేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు శింగనమల నియోజకవర్గంలోని శింగనమల,బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, నార్పల, పుట్లూరు,యల్లనూరు మండలాల్లోని వికలాంగులందరు 9వతేది అమరావతిలోని నాగార్జున యూనివర్శిటీలో చేపట్టిన మహాగర్జనకు తరలిరావాలన్నారు.వికలాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకపోయి సమస్యలు పరిష్కరించేలా ఒత్తిడితీసుకరావడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్‌నాయకులు రామాంజినేయులతోపాటు కొండన్న, నారాయణ,మల్లేష్,కాసెప్ప,నగేష్,తదితిరులు పాల్గొన్నారు.

## తరిమెల వద్ద పెన్నా నదిపై నూతనబ్రిడ్జి పూర్తి

- రాకపోకలను ప్రారంభించిన ఆలూరు సాంబశివారెడ్డి, రామాంజినేయులు



ప్రారంభించిన బ్రిడ్జి వద్ద ప్రజా ప్రతినిధులు

శింగనమల, మార్చి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామం వద్ద పెన్నానదిపై నిర్మించిన నూతన బ్రిడ్జిని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.రామాంజినేయులు, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పెనుకొండ ఎమ్మెల్యే, అనంతపురం పార్లమెంట్ సమన్వయ కర్త ఎం.శంకర్‌నారాయణ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ర్యాలీగా బ్రిడ్జి ప్రారంభోత్సవానికి వెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాదయాత్ర సమయంలో చిట్టూరు, తరిమెల గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారని వారు పేర్కొన్నారు. పాదయాత్ర సమయంలో రెండు గ్రామాల ప్రజలు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని వర్షాకాలంలో నదిలోనుంచి నడుచుకుంటూ అవతలికి వెళ్లాల్సిన అవసరం ఉందని, ప్రజలు తమ ఇబ్బందులను తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఉ న్నతాధికారులతో మాట్లాడి పెన్నానదిపై లెవెల్‌పైపు కల్వర్టు నిర్మించడానికి చర్యలు చేపట్టి ఇందుకుగాను ఎంపి నిధులను దాదాపు 3.50 కోట్లు మంజూరు చేశారన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయి వినియోగంలోకి రావడంతో శింగనమల పెద్దవడుగూరు మండలాల ప్రజల రాకపోకలకు ఎంతో అనుకూలంగా ఉందని ప్రజల కష్టాలను తీర్చి సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తరిమెల గ్రామ ప్రజల కష్టాలను గుర్తించి బ్రిడ్జి నిర్మాణం కృషి చేసిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కంచి రెడ్డి సుధ, గ్రామ సర్పంచు బి.ఓబులేసు, ఎంపిటిసి రమేష్, కంచి రెడ్డి భాస్కర్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, తరిమెల రంగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నగరంలో నీటి ఎద్దడిని పరిష్కరించండి

- నగర పాలక సంస్థ కమిషనర్‌కి వినతిపత్రం అందజేత



నగరపాలక సంస్థ కమిషనర్‌కి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త

నగరంలో ప్రస్తుతం ఉన్న సమస్యను తక్షణం పరిష్కరించాలని శనివారం అనంతపురం టిడిపి వాణిజ్య ప్రధాన కార్యదర్శి వంకదారు వెంకటకృష్ణ మాజీ కార్పొరేటర్ పావురాల చంద్రశేఖర్ నగర పాలక సంస్థ కమిషనర్ మెగా స్వరూప్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీటి ఎద్దడి గురించి సమస్య గురించి అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్‌కి సమస్యను వివరించామన్నారు. 1982లో పాత ఊరిలో ఒక వాటర్ హెడ్ ట్యాంక్ ఉండింది. ఆ వాటర్ ట్యాంక్ ఉ న్నంత వరకు అనంతపురం నగరంలో నీటి సమస్య చాలా తక్కువగా ఉండేది. ఒక సంవత్సరం క్రితం పై భాగంకూలి ట్యాంక్ నిరుపయోగందగా మారింది. అదే ఆ టా ్యంక్‌ని పాలక వర్గం దృష్టి పెట్టి చర్యలు తీసుకొని కొత్తగా ట్యాంక్ నిర్మాణం చేసి ఉన్నింట ఈ రోజు నగరంలో నీటి ఎద్దడి ఇంత తీవ్రంగా ఉండేది కాదు. ఆ ట్యాంక్ ఈ రోజు మరి పురాతనమైపోయి రేపో మాపు కూలిపోయేలా ఉంది. కనుక ట్యాంకు కూలకుండా కూలిపోతే జరగబోయే జన నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్‌కి వినతిపత్రం సమర్పించాము. ఇందులో మాజీ కార్పొరేటర్ తెలుగు దేశం పార్టీ మెంట్ వాణిజ్య ప్రధాన కార్యదర్శి వంకదారు వెంకట కృష్ణ, మాజీ కార్పొరేటర్ పావురాల చంద్రశేఖర్, తెలుగుదేశం లీడర్, సామాజిక కార్యకర్త అనంతపురం జిల్లా మైనార్టీ నాయకులు తుంచర్ల బాబా ఫకృద్దీన్, మైనార్టీ నాయకులు సౌఖత్ అలీఖాన్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, ఎస్సీ సెల్ కార్యదర్శులు ఆదినారాయణ, వాసు, మైనార్టీ భాష పాల్గొన్నారు.

## పెద్ద జలాల పురంలో చీనీ చెట్ల నరికివేత



నరికిన చీనీ చెట్లను పరిశీలిస్తున్న పోలీసులు

శింగనమల, మార్చి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద జలాలపురం గ్రామానికి చెందిన గంగరాజుకు చెందిన 121 చీనీ చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు. జులా కాలువ గ్రామ పంచాయితీ సర్వే నెంబర్ 307-04 లెటర్‌లో 2.74 ఎకరాల్లో సాగు చేసిన 420 మొక్కల్లో దాదాపు మూడున్నర-నాలుగున్నర సంవత్సరం వయస్సు గల చీనీ చెట్లను శుక్రవారం అర్థరాత్రి నరికి వేసినట్లు రైతు తెలిపారు. శనివారం ఉదయం తోట దగ్గరకెళ్లిన రైతు గంగరాజు నరికి వేసిన చెట్లను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం శింగనమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. విషయం తెలిసిన వెంటనే శింగనమ ఎస్ఐ శ్రీధర్, ఎఎస్ఐ చిదంబరప్ప తన సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి నరికిన చీనీ చెట్లను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సంక్షేమ సారధిని మళ్లీ గెలపించుకుందాం

శింగనమల, మార్చి 2 ప్రభాతవార్త

సంక్షేమ సారధి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని జడ్పిటిసి కంచి రెడ్డి సుధ, వైసీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తరిమెల గ్రామ సచివాలయంలో నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇల్లు రిజిస్ట్రేషన్ 140 మంది మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల పేరిట ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం చరిత్రలో నిలిచిపోతుందని బ్యాంకులో రుణాలు తీసుకోవడానికి కూడా మహిళలకు అవకాశం కల్పించారు. రాబోవు రోజుల్లో మన పిల్లల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌ను చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు బి.ఓబులేసు, ఎంపిటిసి రమేష్, కె.కోటేశ్వం రెడ్డి, విఆర్ఓ నవీన్, వెల్ఫేర్ అసిస్టెంట్ సతీష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ హర్షియా భాను తదితరులు పాల్గొన్నారు.



ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## జడ్పికి గుర్తింపు తెచ్చేలా పని చేయండి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



జడ్పి చైర్మన్‌ను సన్మానిస్తున్న పదోన్నతి పొందిన ఉద్యోగులు

అనంతపురం సిటీ, మార్చి 2 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తూ పదోన్నతి పొందిన ఉద్యోగులు జిల్లా పరిషత్‌కు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న ముగ్గురు సీనియర్ అసిస్టెంట్లకు పరిపాలన అధికారులుగా పదోన్నతులు కల్పిస్తూ శనివారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా ఉత్తర్వులు జారీ చేశారు. జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో రమాదేవి, షబ్బీర్ నియాజ్, శ్రీనివాసులుకు పదోన్నతులతోపాటు పోస్టింగ్‌లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. తమ పాలక వర్గం వచ్చిన తర్వాత జిల్లా పరిషత్‌లో అటెండర్ మొదలు ఎంపిడిఓల వరకు పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు. ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పదోన్నతి పొందిన ఉద్యోగులు బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఒ లలితాబాయి, ఏఓలు నాగేంద్ర కుమార్, లెక్కలు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ సవేరాలో వినికిడి శస్త్ర చికిత్సలు అద్వితీయం

- ప్రముఖ సామాజిక వేత్త తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్‌రెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 2 ప్రభాతవార్త

కిమ్స్ సవేరాలో వినికిడి శస్త్ర చికిత్సలు ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా చేపడుతుండటం అద్వితీయమని ప్రముఖ సామాజిక వేత్త తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కిమ్స్ సవేరాలో ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ సామాజిక వేత్త తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాక్లియర్ ఇన్‌ప్లాంట్ శస్త్ర చికిత్స నిపుణుడైన డా.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ.. సమస్త ప్రాణకోటికి బగవంతుడు ఇచ్చిన అద్భుతవరం వినికిడి అన్నారు. దాని ద్వారానే మన చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోగలుగుతున్నామన్నారు. అయితే దురదృష్ట వశాత్తు కొంత మంది పుట్టుకతోనే వినికిడి సమస్యతో జన్మిస్తుంటారని పేర్కొన్నారు. కాక్లియర్ ఇన్‌ప్లాంట్ శస్త్రచికిత్స ద్వారా వినికిడి లో పాన్ని సరిదిద్దవచ్చన్నారు. గతంలో ఈ శస్త్ర కోసం పెద్ద పెద్ద నగరాలకు వెళ్లి రూ.10 నుంచి 20 లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. నేడు అనంతపురంలోని కిమ్స్ సవేరాలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఇలాంటి శస్త్ర చికిత్సలు అందించడం జరుగుతోందన్నారు. కిమ్స్ సవేరాలో 2021లో శస్త్ర చికిత్సలు ప్రారంభమయ్యాయని, ఇప్పటి వరకు 26 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు అందించడంతో వారు బాగా వినగలుగుతున్నారు. బాగా మ ఆట్లాడగలుగుతున్నారన్నారు. జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స పొందిన చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ అబీబ్‌రాజా, అనస్తీషియా డాక్టర్ రవిశంకర్, పిడియాట్రిషన్ మహేష్, ఆడియాలజిస్ట్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవో-Iకు షోకాజ్ నోటీసు జారీ

- చర్యలు నుంచి తప్పించుకోవడానికి ఆ ఎంఈవో-I తీవ్ర ప్రయత్నం

అనంతపురం న్యూటౌన్, మార్చి 2 ప్రభాతవార్త



SHOW CAUSE NOTICE

ఆ ఎంఈవో-Iకు డీఈవో జారీ చేసిన షోకాజ్ నోటీసు

**వార్త ప్రభావం**

జిల్లాలోని ఓ ఎంఈవో-1 తన రెగ్యులర్ మండలంతో పాటు ఇన్‌చార్జ్‌గా ఉన్న మండలంలో బైజూస్ ట్యాబుల రవాణా పేరుతో హెచ్ఎంల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణల పై ఈనెల 2న వార్త దినపత్రికలో బైజూస్ ట్యాబుల రవాణా పేరుతో అక్రమ వసూళ్లు...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. అంతక ముందు రోజు ఈ విషయాన్ని ప్రభాతవార్త వాట్సాఫ్ ద్వారా డీఈవోకు దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. ఇందుకు డీఈవో స్పందించి ఆ ఎంఈవోకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. అలాగే అక్రమ వసూళ్లు చేస్తున్న ఆ ఎంఈవో-1పై విచారణ చేసి నివేదిక అందజేయాలని గుత్తి డీవైఈవోను ఆదేశించింది. విచారణ అధికారి ఆ ఎంఈవో పనిచేసే మండలాలకు వెళ్ళకుండా కేవలం హెచ్ఎంలకు ఫోన్ చేసి ఆ ఎంఈవో-1 ట్యాబుల రవాణాకు డబ్బులు వసూళ్లు చేశారా? లేదా? అని సమాధానం తెలుసుకొని రాయించుకున్నట్లు తెలిసింది. విచారణ అధికారి నుండి మొదటి హెచ్ఎంకు ఫోన్ వెళ్ళిన వెంటనే ఈ విషయం ఆ ఎంఈవో-1కు తెలియడంతో ఆయన చర్యలు నుంచి తప్పించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఆ రెండు మండలాల్లోని హైస్కూల్స్, యూపీ స్కూల్స్ హెచ్ఎంలు, కేజీబీవీల ఎస్‌వోలు, మోడల్‌స్కూల్స్ ప్రిన్సిపాల్స్ అందరూ ఎంఈవో-1 మమ్మల్ని డబ్బులు అడగలేదని రాసివ్వాలని ఆ ఎంఈవో-1 చెప్పినట్లు ఆ రెండు మండలాల్లోని పలువురు టీచర్లు చర్చించుకుంటున్నారు. అయితే విచారణ అధికారి నివేదికతో పాటు షోకాజ్ నోటీసుకు ఆ ఎంఈవో-1 ఇచ్చే వివరణను బట్టి ఆయనపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆ శాఖలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**CHANGE OF NAME**

I, KONANKI CHANDRA SEKHARA CHOWDARY (old name) S/o KONANKI CHINNA VENKATA RAMAPPA residing at 6-651, Gugudu Road, Narpala, Ananthapuramu, A.P. Changing my name from KONANKI CHANDRA SEKHARA CHOWDARY (old name) to **KONANKI CHANDRA SEKHAR NAIDU** (new name). Hence forth, I am being called **KONANKI CHANDRA SEKHAR NAIDU** for all transactions.

## డాక్టరేట్ పొందిన దేవకృపారావు

అనంతపురం సిటీ, మార్చి 2 ప్రభాతవార్త

పట్టణ ప్రాంతాల్లో పేద మహిళలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు, వీరి ఆర్థిక స్వాలంబన కోసం వివిధ మైక్రో ఫైనాన్స్ సంస్థలు పని చేస్తున్న తీరుపై దేవకృపానందరావుకు ఎస్కేయూ డాక్టరేట్ పొందారు. ఎస్కేయూ కామర్స్ విభాగ ప్రొ. కెవి.రమణారెడ్డి పర్యవేక్షణలో దేవకృపానందరావు పిహెచ్‌డి డిగ్రీ కోసం రోల్ ఆఫ్ మైక్రో ఫైనాన్స్ ఇన్స్‌ట్యూషన్స్ ఇన్ అర్బన్ ఏరియాస్ ఏ స్టడీ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఆయన అందించిన పరిశోధన గ్రంథాన్ని విజయవంతంగా డిపెండ్ చేసుకోవడంతో ఎస్కేయూ ఆయనకు డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.



# విజన్‌తో పని చేస్తున్న సీఎం జగన్

## - ఎన్నికల తర్వాత టిడిపి, జనసేన కనుమరుగు కావడం ఖాయం
## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మార్చి 2 ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక విజన్‌తో ముందుకెళ్తూ పేదల సంక్షేమం, అభివృద్ధికోసం అనేక పథకాలను తీసుకొస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరం లోని 26వ డివిజన్‌లో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా స్థానిక కార్పోరేటర్ మీనాక్షమ్మతో కలిసి ఎమ్మెల్యే అనంత వె ంకటరామిరెడ్డి ఇంటింటికీ వెళ్లి వైసీపీ పాలనలో నగరంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు చేకూరిన ఆర్థిక లబ్దిని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మ ఆట్లాడుతూ.. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పని చే శానని చె ప్పుకునే చంద్రబాబునాయుడు పేరు చెబితే ఏ ఒక్క అభివృద్ధి పథకం కూడా గుర్తుకు రాదన్నారు. ముఖ్యమంత్రి ఐదేళ్ల పాలనలోనే అనేక విప్లవాత్మక పథకాలను అందించి ప్రజల గుండెల్లో స్థానం పొందారన్నారు. మరో 45 రోజుల్లో ఎన్నికలు రానుండటంతో ప్రతిపక్ష పార్టీలు కుర్చీల కోసం తాపత్రయ పడుతున్నారన్నారు. అధికారంలోకి వస్తే ఏం చెబుతామో.. ఏం చేస్తామో.. గతంలో తాము ఏం అభివృద్ధి చేశామో చెప్పలేని పరిస్థితుల్లో ప్రతిపక్ష పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల్లో ఎదుర్కొలేక కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. అనంతపురం నగరంలో 56 నెలల పాలనలోనే గతంలో ఎన్నడూ జరగని రీతిలో రూ.800 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేపట్టామన్నారు. అర్బన్ నియోజకవర్గంలో రూ.2304 కోట్లతో సంక్షేమాన్ని, రూ.1045 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా వైసీపీని కావాలని కోరుకుంటున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు వైసీపీ అమలు చేస్తున్న పథకాలనే పేరు మార్చి సూపర్ సిక్స్ పథకాల పేరిట ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ప్రతిపక్ష టిడిపి, జనసేనలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్ర ప్రజలు నమ్మేపరిస్థితి లేదని, రానున్న రోజుల్లో వైసీపీకి ఏకపక్షంగా ప్రజలు అండగా నిలుస్తాయన్నారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో టిడిపి, జనసేనలు కనుమరుగు కావడం ఖాయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, వైసీపీ నేతలు నాగార్జునరెడ్డి, చెన్నారెడ్డి, వెంకటరెడ్డి, రామకృష్ణతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా బిసి వన్నప్ప వర్ధంతి వేడుకలు

## - నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, పట్టణ ప్రముఖులు


వన్నప్ప చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్


రక్తదాతలకు జ్యూస్ ప్యాకెట్ అందచేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు టౌన్, మార్చి 2 ప్రభాతవార్త**
పట్టణానికి చెందిన రాచేపల్లి బిసి వన్నప్ప ప్రథమ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పట్టణ శివారులోని కొనకొండ్ల రోడ్డు శ్రీవివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికారి ప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్, ప్రముఖ వైద్యులు జిఎన్ వెంకటేష్, పత్తి హిమబిందు, జనసేన పార్టీ నాయకులు మణికంత, మాజీ మున్సిపల్‌చైర్మన్ రామలింగప్ప, వైసిపి యువనాయకుల భీమిరెడ్డి, తదితరులు వన్నప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వన్నప్ప తమ ఆత్మీయులని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. పది మందికి సాయపడే వన్నప్ప మృతి బాధాకరమని, ఆయన అడుగు జాడల్లోనే వారి కుమారులు నడుస్తుండడం అభినందనీయమన్నారు.

**ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన :** వన్నప్ప వర్ధంతి సందర్భంగా శ్రీ వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎంబిఎ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హాజరైన వారికి కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినోద్, డాక్టర్ రామ్‌కుమార్‌ల పర్యవేక్షణలో జిఆర్‌బిఎస్, బిపి, ఈసిజి, 2డిఇకో, తదితర ఉచిత పరీక్షలు నిర్వహించారు. దాదాపు 150 మందిపైగా హాజరై వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అలాగే 25 మందికిపైగా విద్యార్థులు స్వచ్ఛంధంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ డాక్టర్ ఆర్.మంజునాథ్, కరస్పాండెంట్ బి.ఓంకారప్ప, కార్యదర్శి గురురాజు, ప్రిన్సిపాల్ హనుమాన్‌ప్రసాద్, కిమ్స్ సవేరా మేనేజర్ ఉప్పర రమేష్, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# 291 మందికి ఉచిత వైద్య పరీక్షలు

## - క్యాన్సర్ నిర్ధారణ శిభిరానికి విశేష స్పందన


ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం


శిభిరం ప్రారంభిస్తున్న వైద్య బృందం

**హిందూపురం టౌన్, మార్చి 2 ప్రభాతవార్త**
స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చైర్మన్‌గా ఉన్న హైదరాబాద్‌లోని బసవతారకం ఇండోర్ అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో శనివారం ఇక్కడ ప్రారంభమైన క్యాన్సర్ నిర్ధారణ ఉచిత పరీక్ష శిభిరానికి విశేష స్పందన వచ్చింది. తొలిరోజే 291 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్టు నిర్వహకులు వెల్లడించారు. క్యాన్సర్ ఆసుపత్రి నుంచి 25 మంది వైద్య నిపుణుల బృందం ప్రత్యేకంగా హిందూపురం వచ్చింది. ఎమ్మెల్యే కార్యదర్శిలు శ్రీనివాసరావు, బాలాజీ, టిడిపి నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, రాష్ట్ర కార్యదర్శి కొల్ల కుంట అంజిన ప్ప, బేవనహల్లి ఆనంద్, రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ ప్రతిమ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ.. ఇక్కడ వైద్య పరీక్షల అనంతరం వ్యాధి ఉ న్నట్లు నిర్ధారణ ప్రాథమికంగా అయితే వెంటనే ఇక్కడ ఉచితంగా మందులుఅందించి తదుపరి హైదరా బాద్‌లోని ఆసుపత్రిలో వ్యాధి నయం అయ్యేంత వరకు ఉచిత సేవలు అందిస్తామన్నారు. కాగా ఆదివారం కూడా ఉచితవైద్య నిర్ధారణపరీక్షలు జరగనున్నాయన్నారు.

# పెనుకొండలో మార్చి 4న చంద్రబాబు సభ


టిడిపి పరిశీలకులు రవీంద్రను ఘోరావ్ చేసిన దృశ్యం

**మొదటిపేజీ తరువాయి...** పిలుపునివ్వడం గమనించ దగ్గ విషయం. మొదట్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్న రాప్తాడు సిద్ధం సభ ప్రాంతంలోనే తెలుగుదేశం పార్టీ కూడా రా కదలి రా పేరుతో మార్చి 4న టిడిపి సభ నిర్వహించాలని ముందుగా భావించారు. అయితే రాప్తాడు బదులు పెనుకొండలో చంద్రబాబు సభ నిర్వహించేందుకు మార్పులు చేశారు.

**టిడిపి పరిశీలకుడు రవీంధ్రను బి.కె.మద్దతు దారుల ఘోరావ్ :** శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారధి మద్దతు దారులు, అభిమానులు ఆగ్రహం చల్లారడం లేదు.
శనివారం టిడిపి పరిశీలకులు రవీంద్ర పెనుకొండలోని బికె.పార్థసారధి ఆధ్వర్యంలో ఉన్న టిడిపి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. బికె.పార్థసారధితో సమాలోచనలు చేసేందుకు పరిశీలకులు అక్కడకు వచ్చినట్లు సమాచారం. పార్టీ పరిశీలకులు టిడిపి కార్యాలయం వద్దకు రాగానే అక్కడే ఉన్న బికె.మద్దతు దారులు, అనుచరులు పరిశీలకుని రవీంధ్ర కారుని చుట్టుముట్టి ఘోరావ్ చేశారు. రవీంధ్ర డౌన్‌డౌన్ అంటూ బికె పార్థసారధికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అంటూ నినాదాలు చేశారు. ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ ఇలాంటి పనులు చేయ వద్దని మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి కార్యకర్తలకు నచ్చ జెప్పేందుకు యత్నించగా మీకు తెలియదులేండి సార్ అంటూ కార్యకర్తలు నిరసనను కొనసాగించడం చర్చనీయాంశంగా మారింది.

# ఓటు అనే ఆయుధంతో జగనాసురుణ్ణి ఇంటికి పంపండి

## - తాడేపల్లి దద్దరిల్లేలా "రా..కదలిరా" సభను జయప్రదం చేద్దాం
## - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి, మార్చి 02, ప్రభాతవార్త**
రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలు రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న జగనాసురుణ్ణి ఇంటికి పంపాలని తెదేపా పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఉమ్మడి జిల్లా టిడిపి పరిశీలకుడు కోవెలమూడి రవీంద్ర(నాని), మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, పుట్టపర్తి పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు బచ్చల పుల్లయ్యలతో కలసి శనివారం పుట్టపర్తి టిడిపి కార్యలయంలో నియోజకవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, ఈ నెల 4వ తేదిన తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెనుకొండ సమీపంలోని కియా పరిశ్రమ దగ్గర నిర్వహించనున్న "రా కదలిరా" సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు సభ ద్వారా తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్ దద్దరిల్లాలన్నారు. అన్ని వర్గాల పట్ల ప్రాణ కంటకంగా మారిన ఈ వైసిపి ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పాలన్నారు. ఈ రెండు నెలలు చాలా కీలకమని నాయకులు కార్యకర్తలు టిడిపి సిద్ధాంతాలను సూపర్ సిక్స్ అంశాలను ప్రజలలోకి బలంగా తీసుకువెళ్ళాన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఉమ్మడి జిల్లాలలోని 14 అసెంబ్లీ 2 పార్లమెంటు స్థానాలను కైవశం చుసుకొని టిడిపి కంచుకోటను పదిలం చెయ్యాలన్నారు. వైసీపి ప్రభుత్వం వైఫల్యాను, అరాచకాలను,దౌర్జన్యాలను, పెరిగిన ధరలను ప్రజలకు వివరించలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజలు, పిల్లల భవిష్యత్తు కోసం తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రి గా చెయ్యాల్సిన అవశ్యకతను ప్రజలకు తెలియజేయాలన్నారు. సైకో పోవాలంటే ఫ్యాన్ రెక్కలను విరచాలని, సైకిల్ రావాలన్నారు. అనంతరం ఎన్నికల శంఖారావం కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు బచ్చల పుల్లయ్య, ఆరు మండలాల కన్వీనర్లు రామాంజనేయులు, వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ, మల్‌రెడ్డి, శివశంకర్, జయచంద్ర సీనియర్ నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, మహమ్మద్ రఫి,మాజీసర్పంచ్ మాణిక్యంబాబా, జయచంద్ర, కృష్ణమూర్తి, మైలే శివశంకర్, పొగాకు డా.జాకీర్, కేశవ రెడ్డి, రమణారెడ్డి, రాయల్ మురళీ, సలాంఖాన్, బాబావలి, పిట్ట ఓబుళరెడ్డి, శ్రీరాంరెడ్డి, పుల్లప్ప, సురేష్ నాయుడు, రాష్ట్ర గిరిజన నాయకుడు కాలేనాయక్, ఎస్‌సి సెల్ రామాంజి, మహిళా నాయకులు గాయత్రి, లావణ్య, రాధమ్మ, మాధవి, మస్తానమ్మ, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# మార్చి 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

## - ఉమ్మడి అనంతపురం జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు ఎం.శ్రీలత


ఉమ్మడి అనంతపురం జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు ఎం.శ్రీలత

**పుట్టపర్తి, మార్చి 2 ప్రభాతవార్త**
వినియోగదారుల హక్కుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉండాలి అని ఉమ్మడి అనంతపురం జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు ఎం.శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణ, వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల యొక్క హక్కు అని అర్థం. 1962 మార్చి 15న అమెరికా దిగువ సభలో వినియోగదారు హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షులు జాన్ ఎఫ్ కెనడి అమెరికా ప్రజలకు మొదటిసారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించారు. 1972లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘాల సంస్థ ప్రాంతీయ సంచాలకుడు అన్వర్ ఫజల్ మార్చి 15 తేదిని ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా పరిగణించాలని తీర్మానించారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 20 సంఘాలు, సంస్థలు 1973 మార్చి 15ని వ ఇనియోగదారుల హక్కుల దినంగా పాటించాయి. భారతదేశంలో 1986లో వినియోగదారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో కళాశాల, విశ్వవిద్యాలయాల్లో పాఠ్యపుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగదారుల విద్య చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియజేయాలని ప్రకటన ద్వారా తెలియజేశారు.

# 50వేలకు తగ్గకుండా మెజారిటి


విలేకర్లతో మాట్లాడుతున్న కాలవ

**మొదటిపేజీ తరువాయి...** స్టీల్‌పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక జోన్‌ను రూపొందిస్తానన్నారు. అత్యంత వెనుకబడిన గుమ్మఘట్ట మండలాన్ని పచ్చని పైర్లతో కళకళలాడే విధంగా చేస్తానన్నారు. రాయదుర్గం రూరల్ మండలంలో ఆవులదట్ల బ్రాంచ్ కెనాల్ ద్వారా గ్రామాలన్నీ సస్యశ్యామలమవుతాయన్నారు. మాల్యం బ్రాంచ్ కెనాల్ ద్వారా కణేకల్లు మండలంలో అదనపు ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. రాయదుర్గం పట్టణంలో గార్మెంట్స్ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తానని కాలవ శ్రీనివాసులు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు హనుమంతరెడ్డి, కురుబ హనుమంతు, బలరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు నాగల్లి రాజు, ఎంపిటిసిలు గంగాధర, మొండి మల్లికార్జున, వెంకట్‌రెడ్డి, టంకశాల హనుమంతు, సుదర్శన్, కేశవరెడ్డి, కాలవ సనన్న, నాగార్జున, కేశప్ప, నారాయణస్వామి, లాయర్ రామకృష్ణ, వెంకటేష్, తిప్పేస్వామి, శ్రీరాములు, రామాంజినేయులు, బసవరాజు, వన్నూరుస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, చెన్నవీర, పరమేష్, గోవిందు, తయప్ప, బసప్ప, దురుగాప్ప, మంజు, మహేష్, గులెప్ప, నరసింహ, రాము, పరందం,శంకర్, గోపాల్, బీమలింగ తదితరులు పాల్గొన్నారు.

# ఆమిద్యాలలో 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం

## - ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్
## - ఎమ్మెల్యే వెంట కార్యక్రమంలో టీడీపీతోపాటు జనసేన నాయకులు


బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, స్థానిక టీడీపీ, జనసేన నాయకులు


ప్రజలకు ఆరు గ్యారెంటీలను వివరిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం శనివారం ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మధ్యాన్నం గ్రామానికి చేరుకోగానే టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ టీడీపీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి రాష్ట్రంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే 6 గ్యారెంటీలను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే అనుభజ్ఞుడైన నారా చంద్రబాబు నాయకత్వం అవసరమని మోసపూరిత వాగ్దానాలతో మోసం చేసిన వైఎస్సార్‌సీపీకు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ బి.సి.మారెన్న, నాయకులు దేవినేని పురుషోత్తం, మోపిడి గోవిందు, నెట్టం రాంబాబు, బొక్కసం రాజశేఖర్, శ్రీధర్, సూరి, ఆనంద్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్, నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులు సీఎం జగన్‌ని నమ్మే పరిస్థితుల్లో లేరు

## - వారు టిడిపి వైపు ఉన్నారు.. మాజీ మంత్రి పరిటాల సునీత
## - పేరూరు పంచాయితీకి చెందిన దళితులు టిడిపిలో చేరిక


టిడిపిలోకి చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, మార్చి 2 ప్రభాతవార్త**
దళిత, గిరిజనులు తమ వైపే ఉన్నారని వైసీపీ ప్రభుత్వం భ్రమ లో ఉందని, కానీ వారు తెలుగు దేశం పార్టీ వైపు చూస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరు పంచాయితీ పరిధిలోని కురుగుండ్ల కాలనీలో ఉన్న వైసీపీకి చెందిన దళితులు తెలుగుదేశం ఆపర్టీలో చేరారు. వెంకటాపురంలోని తన నివాసానికి వచ్చిన వారికి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పారు. పార్టీలోకి చేరిన వారిలో సాయి, నారాయణ, ప్రకాష్, హరి, మాధవయ్య, మూర్తి, శివ, గంగరత్నమ్మ, పెద్దక్క, ఆంజినేయులు, వారి కుటుంబ సభ్యులు పార్టీలోకి చేరారు. వైసీపీలో దళితులకు ఏ మాత్రం ప్రాధాన్యత లేదని ఈ సందర్భంగా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ఎలాంటి మేలు చేయకపోగా, కనీస గౌరవం ఇవ్వలేదని అందుకే టిడిపిలోకి చేరినట్టు చెప్పారు. పరిటాల సునీత అందరిని ఒకే రకంగా చూస్తారని, వారు అభిప్రాయపడ్డారు. మరోవైపు సునీత మాట్లాడుతూ.. దళితులు వైసీపీ వెంట ఉన్నారన్నది కేవలం ప్రచారం మాత్రమేనన్నారు. వాస్తవంగా ఈ ప్రభుత్వంలో అత్యంత ఎక్కువగా బాధింపబడింది. దాడులకు గురైంది దళితులేనన్నారు. సీఎం జగన్‌రెడ్డి మాటలు నమ్మే పరిస్థితుల్లో వారు లేరన్నారు. అందుకే వైసీపీకి బుద్ధి చెప్పేందుకు రాష్ట్రంలో దళితులంతా సిద్దంగా ఉన్నారన్నారు.

# పిలిచి అవమానించారని కదిరి ఆర్యవైశ్యుల ఆగ్రహం

## - జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్రీకాంత్


భగీరథ నవీన్

**హిందూపురం, మార్చి 2 ప్రభాతవార్త**
ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పిలిచి అవమానించారని కదిరి నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ఆర్యవైశ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని బహిష్కరించి బయటకు వెళ్లి పోవాలనుకున్న సంఘటన జిల్లా ఆర్యవైశ్య నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా చోటు చేసుకుంది. శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారి జిల్లా కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. హిందూపురంలోని ఒక్క ప్రైవేట్ ఫంక్షన్ హాలులో శనివారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్యవైశ్యులు హాజరయ్యారు. సభా వేదికపైకి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని పిలిచి కదిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిని ఆహ్వానించలేదు. దీంతో ఎంతో సేపు సహనంతో వేచి ఉన్నా తమను పట్టించుకోవడం లేదని ఒకసారిగా తమ కుర్చీలోంచి పైకి లేచి కదిరి ఆర్యవైశ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో వచ్చిన వారు అక్కడ నుంచి బయటకు వెళ్లిపోతుండగా ఒక్కసారిగా సమావేశం గందరగోళం నెలకొంది. వెంటనే తేరుకున్న నిర్వాహకులు దిద్దుబాటు చర్యలు తీసుకుని సర్దిచెప్పడంతో వారు శాంతించారు. జిల్లా అధ్యక్షులుగా జేపికె రాము, కోశాధికారిగా శ్రీకాంత్, శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ సంఘం కార్యదర్శిగా పదవీ ప్రమాణం చేశారు. మొత్తం 230 మంది నూతన కమిటీలో ఉన్నారు. ముఖ్యంగా అతిథులుగా వివిధ ప్రాంతాల నుంచి ఆర్యవైశ్య సంఘం నాయకులు కోటా సత్యం, పోతుల సురేష్, ఎంఎస్ పార్థసారధి తదితరులు హాజరయ్యారు.

# రేపు రా కదలిరా.. బహిరంగ సభ

## - టిడిపి శ్రేణులకు కందికుంట పిలుపు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మార్చి 2 ప్రభాతవార్త**
హిందూపురం పార్లమెంట్ పరిధిలోని పెనుకొండ నియోజకవర్గ పరిధిలోని కియా వద్ద సోమవారం నిర్వహించే రా కదలిరా బహిరంగ సభను నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పిలుపుని చ్చారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రా కదలిరా ముగింపు సభలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారని ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు బాధ్యతగా తీసుకుని పెద్దఎత్తున తరలివచ్చే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తానే అభ్యర్థిగా ఉంటానని, ఈ విషయంలో గందరగోళం సృష్టిస్తున్నారని, గ్లోబల్ ప్రచారం చేస్తున్న విషయాలను నమ్మకూడదని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎన్నికలకు సమాయత్తం కావాలని అందుకు తాము సిద్దంగా ఉన్నామని పార్టీ శ్రేణులు కూడా సిద్దంగా ఉ ండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.